


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు: 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :124 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ ఆదివారం 01 మార్చి 2026

## వేట్లపాలెంలో విస్ఫోటనం తీవ్ర దిగ్భ్రాంతికరం: పవన్ కల్యాణ్

మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన పవన్ కల్యాణ్
బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న ఉప ముఖ్యమంత్రి
పేలుళ్లకు కారణాలపై విచారణ జరుపుతున్నట్లు వెల్లడి



2

### కాకినాడ జిల్లా సూర్యశ్రీ ఫైర్‌వర్క్స్ కేంద్రంలో

# భారీ పేలుడు

ఘటనా స్థలంలోనే 21 మంది దుర్మరణం
పేలుడు ధాటికి పొలాల్లోకి ఎగిరిపడ్డ మృతదేహాలు
ఐదు కిలోమీటర్ల మేర వినిపించిన భారీ శబ్దం
తీవ్రతకు పక్క గ్రామంలోని స్కూల్ స్లాబ్ కు పగుళ్లు




2

జిల్లాలో శనివారం మధ్యాహ్నం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సామర్లకోట మండలం వేట్లపాలెం, జి.మేడపాడు గ్రామాల మధ్య గోదావరి కాలువ పక్కన ఉన్న సూర్యశ్రీ ఫైర్‌వర్క్స్ కేంద్రంలో భారీ విస్ఫోటనం సంభవించింది. ఈ ప్రమాదంలో 21 మంది మరణించడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించి మంటలు చెలరేగాయి.ప్రమాద తీవ్రత ఊహించని స్థాయిలో ఉంది. పేలుడు ధాటి ఎంత భయానకంగా ఉందంటే.. అక్కడ పనిచేస్తున్న కార్మికుల మృతదేహాలు తునాతునకలై గాల్లోకి ఎగిరి, పక్కనే ఉన్న పొలాల్లో పడ్డాయి. చెల్లాచెదురుగా పడి ఉన్న శరీర భాగాలు చూసి స్థానికులు దిగ్భ్రాంతికి గురయ్యారు

### కాకినాడ జిల్లా బాణసంచా పేలుడుపై

## ప్రధాని మోదీ దిగ్భ్రాంతి...

**రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన**

కాకినాడ ఘటన దురదృష్టకరమన్న ప్రధాని మోదీ
బాధితుల కుటుంబాలకు అండగా ఉంటామని వెల్లడి
గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున సాయం ప్రకటన
బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి



2

### క్యాన్సర్ రహిత సమాజమే లక్ష్యంగా

## అడుగులు వేస్తున్నాం:

15 ఏళ్లలోపు బాలికలకు ఉచిత హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ షురూ
ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు కీలక హామీ
వైద్య రంగానికి బడ్జెట్‌లో 6 శాతంతో నిధుల వెల్లువ
గత ప్రభుత్వంలో తిరుమల పవిత్రతకూ భంగం కలిగించారంటూ ఫైర్

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని జోడు గుర్రాల్లా పరుగులు పెట్టిస్తున్నామని, ప్రజారోగ్యానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం రావివలసలో శనివారం హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడుతూ... క్యాన్సర్ రహిత సమాజమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు.



2

### ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల

## నేపథ్యంలో కేంద్రం అప్రమత్తం

అంతర్జాతీయ విమాన సర్వీసులకు ప్రత్యామ్నాయ మార్గాల సూచన
దేశంలోని ప్రధాన విమానాశ్రయాల్లో హై అలర్ట్
విదేశాంగ శాఖతో సమన్వయం చేసుకుంటున్న పౌర విమానయాన శాఖ
విమాన షెడ్యూల్ మార్పులపై ప్రయాణికులకు సమాచారం ఇవ్వాలని ఆదేశాలు



2

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ శనివారం భారీ సైనిక చర్యను ప్రారంభించిన నేపథ్యంలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అప్రమత్తమైంది. పశ్చిమ ఆసియాలో (మిడిల్ ఈస్ట్) నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా, అంతర్జాతీయ సర్వీసులు నడిపే అన్ని భారతీయ విమానయాన సంస్థలకు కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది.



### ఆంధ్ర యూనివర్సిటీకి పూర్వవైభవం

# తీసుకువస్తాం

-ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలపై మంత్రి లోకేష్ సమీక్ష
-ఏయూని ప్రపంచస్థాయిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మార్చడమే లక్ష్యం
-మార్చి 26 నుంచి ఏప్రిల్ 26 వరకు పూర్వ విద్యార్థులతో వేడుకలు
-యూనివర్సిటీ వందేళ్ల విజన్‌కు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశం

2

చారిత్రక నేపథ్యం కలిగిన ఆంధ్ర యూనివర్సిటీకి (ఏయూ) పూర్వవైభవం తీసుకువచ్చే దిశగా కృషి చేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలను చరిత్రలో నిలిచిపోయేలా, కనీవినీ ఎరుగని రీతిలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై వర్సిటీ వైస్ ఛాన్స్ లర్ (వీసీ) ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి లోకేశ్ విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు.

## దేశవ్యాప్త హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభించిన ప్రధాని మోదీ

-14 ఏళ్లు పైబడిన బాలికల కోసం దేశవ్యాప్త హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం
-రాజస్థాన్‌లో పలు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన
-21,800 మందికి పైగా కొత్త ఉద్యోగులకు నియామక పత్రాల పంపిణీ



2

సర్వైకల్ క్యాన్సర్‌పై ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్త పోరాటానికి శ్రీకారం చుట్టారు. మహిళల్లో క్యాన్సర్ మరణాలకు ప్రధాన కారణాల్లో ఒకటైన గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నిర్మూలించే లక్ష్యంతో 14 ఏళ్లు పైబడిన బాలికల కోసం రూపొందించిన హెచ్‌పీవీ (హ్యూమ) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి లాంఛనంగా ప్రారంభించారు

### కాకినాడ జిల్లా బాణాసంచా

## పేలుడు ఘటనపై జగన్ దిగ్భ్రాంతి

-వేట్లపాలెం బాణాసంచా పేలుడు ఘటనపై జగన్ స్పందన
-ప్రమాదంలో పలువురు మృతి చెందడంపై ఆవేదన
-మృతుల కుటుంబాలకు అండగా నిలవాలని ప్రభుత్వానికి సూచన



2

# ఆంధ్ర యూనివర్సిటీకి పూర్వవైభవం తీసుకువస్తాం:

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆంధ్ర యూనివర్సిటీకి దశాబ్దాల ఘన చరిత్ర ఉందని గుర్తుచేశారు. ఈ యూనివర్సిటీని ప్రపంచంలోనే మేటి విద్యాసంస్థగా, 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'గా తీర్చిదిద్దేందుకు ఈ శతాబ్ది ఉత్సవాలు ఒక వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. మార్చి 26 నుంచి ఏప్రిల్ 26వ తేదీ వరకు నెల రోజుల పాటు జరగనున్న ఈ ఉత్సవాల్లో పూర్వ విద్యార్థులను (అల్యూమిని) విస్తృతంగా భాగస్వాములను చేయాలని సూచించారు. వారి అనుభవాలు, విజయాలు ప్రస్తుత తరానికి స్ఫూర్తినిచ్చేలా కార్యక్రమాలు రూపొందించాలన్నారు. శతాబ్ది ఉత్సవాల్లో ఏయూ ఘన చరిత్ర ప్రతిబింబించేలా అన్ని చర్యలు తీసుకోవాలని, దీనికోసం నియమించిన వివిధ కమిటీల మధ్య సమన్వయం ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. మీడియా పబ్లిసిటీకి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ప్రస్తుత విద్యార్థులతో కళలు, సంగీతం, సాహిత్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలను వినూత్నంగా రూపొందించాలని చెప్పారు. ఈ ప్రక్రియలో విద్యార్థుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కేవలం యూనివర్సిటీకే పరిమితం కాకుండా, ఉత్తరాంధ్ర ప్రజలను, విద్యార్థులను కూడా ఈ వేడుకల్లో భాగస్వాములను చేయాలని లోకేష్ దిశానిర్దేశం చేశారు. ప్రముఖులతో వివిధ అంశాలపై ప్రత్యేక సదస్సులు నిర్వహించడంతో పాటు, యూనివర్సిటీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాబోయే వందేళ్ల విజన్‌కు తగిన 'యాక్షన్ ప్లాన్'ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.సమీక్షలో భాగంగా వీసీ ప్రొఫెసర్ రాజశేఖర్ మాట్లాడుతూ, శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వర్సిటీలో చేపట్టబోయే అభివృద్ధి పనులు, ఏప్రిల్ 26న జరిగే శతాబ్ది స్థాపన దినోత్సవ అజెండాను మంత్రికి వివరించారు. అనుబంధ కళాశాలలను కూడా ఉత్సవాల్లో కలుపుకుని వెళతామని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, యూనివర్సిటీతో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ ఉత్సవాల్లో భాగం చేయాలని, దీనిద్వారా విశ్వవిద్యాలయానికి మంచి గుర్తింపు (విజిబిలిటీ) తీసుకురావాలని సూచించారు. శతాబ్ది ఉత్సవాల నిర్వహణ ఒక అద్భుత అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు.ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, పీజీవీఆర్ నాయుడు (గణబాబు), విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావుతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా సూర్యశ్రీ ఫైర్‌వర్క్స్

# కేంద్రంలో భారీ పేలుడు

. పేలుడు శబ్దం దాదాపు 5 కిలోమీటర్ల వరకు వినిపించిందని, దట్టమైన పొగలు ఆ ప్రాంతాన్ని కమ్మేశాయని స్థానికులు తెలిపారు. ఈ పేలుడు తీవ్రతకు పక్క గ్రామంలోని ఓ ప్రైవేటు పాఠశాల స్లాబ్ కూడా పగుళ్లు ఇచ్చిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైర్ ఇంజిన్లతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. తీవ్రంగా గాయపడిన మరో 8 మందిని అంబులెన్సుల్లో సమీప ఆసుపత్రులకు తరలించారు. పోలీసులు, ఇతర అధికారులు ఘటనా స్థలంలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. బాణసంచా తయారీలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, అమాయక ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# దేశవ్యాప్త హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభించిన ప్రధాని మోదీ

.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని సమక్షంలో పలువురు పాఠశాల విద్యార్థినులకు టీకాలు వేశారు. అనంతరం మోదీ వారితో ముచ్చటించారు. ఈ బృహత్తర కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా లక్షలాది మంది బాలికలకు భవిష్యత్తులో క్యాన్సర్ ముప్పు నుంచి రక్షణ లభిస్తుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. నివారణ ఆరోగ్య సంరక్షణకు తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ కార్యక్రమం నిదర్శనమని పేర్కొంది.

రాజస్థాన్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు. కిషన్‌గఢ్ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, గవర్నర్ స్వాగతం పలికారు. ఈ పర్యటనలో జైపూర్-బండికుయ్ ఎక్స్‌ప్రెస్‌వే, అమృత్‌సర్-జామ్‌నగర్ ఎకనామిక్ కారిడార్‌లోని ఓ భాగాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే జోధ్‌పూర్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు నిర్మించనున్న నాలుగు లేన్ల ఎలివేటెడ్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.వీటితో పాటు 'ప్రతి ఇంటికి నీరు' పథకంలో భాగంగా తాగునీటి ప్రాజెక్టులకు, పునరుత్పాదక ఇంధన రంగంలో భాగంగా విద్యుత్ సరఫరా వ్యవస్థ, గ్రిడ్ సబ్-స్టేషన్లకు కూడా ఆయన శంకుస్థాపనలు చేశారు. రాష్ట్రంలో 'రోజ్‌గార్ ఉత్సవ్' కింద కొత్తగా ఎంపికైన 21,800 మందికి పైగా అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. మహిళల ఆరోగ్యం, మౌలిక సదుపాయాల విస్తరణ, ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రధాని రాజస్థాన్ పర్యటన సాగింది

# కాకినాడ జిల్లా బాణాసంచా పేలుడు ఘటనపై జగన్ దిగ్భ్రాంతి

గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్

కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో చోటుచేసుకున్న భారీ పేలుడు ఘటనపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ స్పందించారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన విచారాన్ని తెలియజేశారు.

ప్రమాదంలో కార్మికులు మృతి చెందడం తనను తీవ్రంగా కలచివేసిందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఇటువంటి విషాద సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అలాగే, ఈ ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం ప్రకటించాలని జగన్ డిమాండ్ చేశారు. పేలుడు ధాటికి గాయపడిన వారికి వెంటనే మెరుగైన వైద్య సహాయం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.

# క్యాన్సర్ రహిత సమాజవే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం:

మహిళల్లో అత్యధికంగా వస్తున్న సర్వైకల్ క్యాన్సర్‌ను అరికట్టేందుకు 15 ఏళ్లలోపు బాలికలకు హెచ్‌పీవీ టీకాలను ఉచితంగా అందిస్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. బయట మార్కెట్లో రూ.4 వేలు ఉండే ఈ టీకాను, రాష్ట్రంలోని 3.45 లక్షల మంది బాలికలకు ఉచితంగా అందించేందుకు రూ.14.11 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. కర్నూలులో రూ.50 కోట్లతో స్టేట్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేస్తున్నామని, తాజా బడ్జెట్‌లో వైద్య రంగానికి ఏకంగా రూ.19,305 కోట్లు కేటాయించామని తెలిపారు. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు.ఉత్తరాంధ్ర అభివృద్ధిపై సీఎం కీలక ప్రకటన చేశారు. రాబోయే మూడేళ్లలో ఉత్తరాంధ్రలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి, ప్రతి ఎకరానికి నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్, విశాఖలో డేటా సెంటర్ల రాకతో ఈ ప్రాంత ముఖచిత్రం మారిపోనుందని చెప్పారు.గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత పాలకులు ప్రజలనే కాకుండా దేవుడిని కూడా మోసం చేశారని, తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడి అపచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా భూములు కాజేయాలని చూస్తే, తాము అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసి ప్రజలకు భరోసా కల్పించామని గుర్తుచేశారు. సమపాళ్లలో అభివృద్ధి, సంక్షేమం అందిస్తూ 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ' ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దడమే ఎన్డీఏ కూటమి లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

# విద్యార్థులకు జిల్లా కలెక్టర్ మరియు మత్రి కలిసి సైకిళ్లను పంపిణీ

అద్దంకి మండలంఏల్చూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్ధులకు చదువులకు ఇబ్బంది లేకుండా ఉండాలన్న లక్ష్యంతో వారికి సైకిళ్లను అందిస్తున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి నియోజకవర్గంలో చేపట్టిన సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం ఏల్చూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్ధులకు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తో కలిసి ఆయన సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ విలేకరులతో మాట్లాడుతూ, సిఎస్ఆర్ నిధులతో 460 మంది విద్యార్ధులకు సైకిళ్లు అందించడం జరిగిందన్నారు. విద్యార్ధులకు మంచి విద్య అందించడంతో పాటు వారు పాఠశాలకు ఇబ్బంది లేకుండా రావలని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో ఎన్నో సంస్కరణలను అమలు చేస్తోందన్నారు

## ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల

# నేపథ్యంలో కేంద్రం అప్రమత్తం

ప్రయాణికుల భద్రతే అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేస్తూ, ఆయా దేశాల ఎయిర్ స్పేస్ అడ్వైజరీలు, నోటీస్ టు ఎయిర్‌మెన్ (చీూూవీం) హెచ్చరికలను నిరంతరం గమనించాలని సూచించింది.మిడిల్ ఈస్ట్ గగనతలంలో ఆంక్షలు అమల్లోకి రావడంతో, అవసరమైన చోట విమానాలను దారి మళ్లించాలని (రీ-రూటింగ్), గ్లోబల్ సేఫ్టీ ప్రోటోకాల్స్ పాటించాలని ఎయిర్‌లైన్స్‌ను ఆదేశించింది. ఈ మేరకు పౌర విమానయాన శాఖ కార్యదర్శి సమీర్ కుమార్ సిన్హా.. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ూూ×), డీజీసీఏ (ణ+జూ), ఎయిర్‌లైన్ ఆపరేటర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు దేశంలోని ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయాలను అలర్ట్ చేశారు. విమానాల దారి మళ్లింపు, అత్యవసర ల్యాండింగ్‌లు జరిగితే ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా గ్రౌండ్ హ్యాండ్లింగ్, ఇమ్మిగ్రేషన్, ఇతర సౌకర్యాలను సిద్ధంగా ఉంచాలని ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్లకు సూచించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం విదేశాంగ శాఖతో (వీజూూ) నిరంతరం సమన్వయం చేసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.మరోవైపు, విమాన రాకపోకల్లో జాప్యం లేదా మార్పులు ఉంటే వెంటనే ప్రయాణికులకు తెలియజేయాలని విమానయాన సంస్థలను ఆదేశించారు. ప్రయాణికులు కూడా తమ ప్రయాణానికి ముందు ఎయిర్‌లైన్స్‌తో సంప్రదించి, తాజా సమాచారం తెలుసుకోవాలని సూచించారు.

# కాకినాడ జిల్లా బాణసంచా పేలుడుపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి...

ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లాలో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఓ బాణసంచా తయారీ కర్మాగారంలో ప్రమాదవశాత్తు జరిగిన పేలుడు ఘటనలో ప్రాణనష్టం సంభవించడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను ఎంతగానో కలచివేసిందని పేర్కొన్నారు.

ఈ మేరకు ప్రధాని మోదీ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. "కాకినాడ జిల్లాలోని బాణసంచా కర్మాగారంలో ప్రమాదవశాత్తు జరిగిన పేలుడులో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరం. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు మరియు వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని ప్రధాని పేర్కొన్నారు. అలాగే ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయాన్ని కూడా ప్రధాని ప్రకటించారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు వెల్లడించారు. అలాగే ప్రమాదంలో గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రధాని తెలిపారు.

# మారు వేషంలో ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

గుంటూరు జిల్లా

ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.

సాధారణ వ్యక్తిలా మాస్క్ ధరించి ఆసుపత్రికి వెళ్లిన కలెక్టర్.చికిత్స పొందుతున్న రోగులు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ క్రమంలో కలెక్టర్ పట్ల దురుసుగా ప్రవర్తించిన ఆసుపత్రి సిబ్బంది తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగుల పట్ల సిబ్బంది వ్యవహరిస్తున్న తీరుపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

# వేట్లపాలెంలో విస్ఫోటనం తీవ్ర దిగ్భ్రాంతికరం:

కాకినాడ జిల్లాలో బాణసంచా పరిశ్రమలో పేలుడు జరిగి 21 మంది మరణించిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వేట్లపాలెం వద్ద జరిగిన ఈ పేలుడు ఘటనలో పలువురు మృతి చెందారని తెలిసి ఆవేదనకు గురయ్యానని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.ఈ దుర్ఘటన గురించి తెలియగానే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. కలెక్టర్, ఎస్పీ ఘటన స్థలంలో ఉండి పరిస్థితిని, సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ, క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బాణాసంచా తయారీ పరిశ్రమ వద్ద ఇంకా పేలుళ్లు చోటుచేసుకుంటున్నట్లు అధికారులు తెలియజేశారని, పేలుళ్లకు కారణాలపై విచారణ ప్రారంభించినట్లు తెలిపారు.బాణాసంచా పరిశ్రమలపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని, భద్రత చర్యలను తనిఖీ చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. పరిసర గ్రామాలకు పొగ అలుముకున్న క్రమంలో ఆయా గ్రామాల ప్రజలకి ధైర్యం చెప్పి, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సహాయక చర్యల పర్యవేక్షణ కోసం, బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పడానికి మంత్రి కందుల దుర్గేశ్, ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను ఘటనాస్థలానికి పంపించినట్లు తెలిపారు

# ఘనంగా జరిగిన శ్రీచైతన్య స్కూలు సైన్స్ ఎక్స్పో

విజేత చిలకలూరిపేట

నర్సరావుపేట రోడ్డులోని శ్రీచైతన్య స్కూలు నందు సైన్స్ ఎక్స్పో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చిలకలూరిపేట స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు , పాఠశాల ప్రిన్సిపల్ బి. మహేష్ విచ్చేసినారు, ముందుగా స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు డాక్టర్ సి. వి . రామన్ చిత్రపటానికి పూల మాలను వేసి, తదుపరి " నేటి బాలలే రేపటి పౌరులు" అని చెప్పి ప్రతి ఒక్కరు సి. వి . రామన్ ను, ఆదర్శంగా తీసుకొని సైన్సుపై ఎక్కువ మక్కువ చూపాలని తెలియజేశారు. తరువాత పాఠశాల ప్రిన్సిపల్ బి. మహేష్ మాట్లాడుతూ ముందు రాబోయే తరాల వారికి సైన్సు అందరికి ముఖ్యమని, సైన్సు ప్రాధాన్యతను అందరికి పూర్తిగా వివరించాడు.కార్యక్రమంలో భాగంగా వివిధ సైన్సు ప్రదర్శనలు జరిగాయి. వాటిలో రోబో చేసిన రకరకాల విన్యాసాలు, విద్యుత్ ఉత్పాదన, సౌర విద్యుత్ విధానం, జీర్ణ క్రియ పనితీరు, మురికినీరు శుద్ధికరణ, మొదలైన రక రకాల ప్రదర్శనలతో విద్యార్థులు అందరిని పిలరించారు.ఈ కార్యక్రమానికి ఏ.జీ.ఎం - ఎన్.అంజయ్య , ఆర్ .ఐ అప్పాజీ, ప్రిన్సిపల్ బి. మహేష్ , పల్నాడు జిల్లా కో- ఆర్డినేటర్ కె.శ్రీనివాసరావు, ఏ.వో కోటి, డీన్. షేక్.షబ్బీర్ , సిబిబ్యాచ్ ఇన్చార్జి సృజనా , ప్రైమరీ ఇంచార్జ్ జె. కోటేశ్వరరావు , ప్రీ ప్రైమరీ ఇన్చార్జి రాధికా, మరియు సైన్సు ఉపాధ్యాయ సిబ్బంది, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది అందరూం పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం జేశారు




# మెగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.

కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ఆపరేషన్ వజ్రప్రహార్ కార్యక్రమంలో భాగంగా మైదుకూరు డిఎస్పీ జి. రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ సిబ్బంది,బద్వేలు అర్బన్ సీఐ రామకృష్ణ, రూరల్ సి.ఐ కృష్ణయ్య మరియు ఎస్ఐలతో కలిసి శనివారం తెల్లవారు జామున శివనగర్ మరియు సుందరయ్య కాలనీలలో మెగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ తనిఖీల సందర్భంగా సుమారు రూ.20 వేలు విలువైన పటాకులను అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా, సరైన పత్రాలు లేని 13 మోటార్ సైకిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నారు



విజేత
ఆదివారం 01 మార్చి 2026

# పింఛన్ల పంపిణీలో చంద్రబాబుకు సాటి మరొకరు లేరు : ప్రత్తిపాటి

- మధ్యాహ్నం 12 లోపే రాష్ట్రంలో నూటికి నూరుశాతం పింఛన్ల పంపిణీ : ప్రత్తిపాటి.
- 66 లక్షల మందికి సామాజిక పింఛన్లు అందిస్తున్న ఏకైక నాయకుడు దేశంలో చంద్రబాబు ఒక్కరే : ప్రత్తిపాటి.
- ప్రజలు కూడా తమకు నష్టంచేసే ప్రభుత్వాన్ని వద్దనుకుంటున్నారు : ప్రత్తిపాటి.
- పెట్టుబడుల రాక.. రాష్ట్ర ఆదాయ వృద్ధి..సంపద పేదలకు పంచాలన్నదే చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల జీవితాశయం : ప్రత్తిపాటి.
- ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ప్రత్తిపాటి.- పలువార్డులు, గ్రామాల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందించిన మాజీమంత్రి.





విజేత చిలకలూరిపేట నియోజకవర్గం
అభివృద్ధి, సంక్షేమమే తన రెండుకళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రప్రగతి, ప్రజల సంతోషం కోసం శ్రమిస్తున్నారని, మరే ముఖ్యమంత్రికి సాధ్యం కాని విధంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల అందచేయడంలో చంద్రబాబు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.
శనివారం ఆయన కూటమినాయకులతో కలిసి నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. తొలుత చిలకలూరిపేట పట్టణంలోని 6, 7 వార్డుల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నాయకులతో కలిసి పింఛన్లు అందచేసిన ప్రత్తిపాటి, కట్టుబడివారిపాలెం, సాతులూరు గ్రామాల్లో జరిగిన పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.
సుపరిపాలన..ప్రజా సంక్షేమం..పెట్టుబడుల ఆకర్షణతో రాష్ట్రాభివృద్ధే చంద్రబాబు లక్ష్యం
సెలవుని దృష్టిలో పెట్టుకొని ముందురోజు పేదలకు పింఛన్లు పంపిణీ చేయాలన్న ఆలోచన చంద్రబాబుదేనని, మధ్యాహ్నం 12 లోపే నూటికి నూరుశాతం రాష్ట్రవ్యాప్తంగా పింఛన్లు అందచేస్తున్న ఘనత ముఖ్యమంత్రిదేనని ప్రత్తిపాటి కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ లో 66 లక్షల మందికి సామాజిక పింఛన్లు అందిస్తున్న ఏకైక నాయకుడు దేశంలో చంద్రబాబు ఒక్కరేనన్నారు. జగన్ రాష్ట్రంపై అప్పులభారం వేసినా.. ప్రతికుటుంబానికి పెద్దకొడుకుగా ఉంటానన్న హామీని చంద్రబాబు నిలబెట్టుకున్నారని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రంలో సుపరిపాలన నడవడానికి, ప్రజలకు సకాలంలో సంక్షేమం.. అభివృద్ధికి అవసరమైన పెట్టుబడల సాధనలో చంద్రబాబుకు సాటి మరెవరూ లేరని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రజలు కూడా తమకు నష్టం చేసే, తమను ఇబ్బంది పెట్టే ప్రభుత్వం వద్దని బలంగా కోరుకుంటున్నారన్నారు. ప్రజల అభిమానంతో లక్షలకోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న చంద్రబాబు సంకల్పం తప్పకుండా నెరవేరుతుందన్నారు. పెట్టుబడులు రావాలి.. రాష్ట్ర ఆదాయం పెరగాలి.. అది పేదలకు అందించాలన్నదే చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల జీవితాశయమని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమంలో చైర్మన్ వడ్రాణం హరిబాబు, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు బత్తినేని శ్రీనివాసరావు, అమరా రమాదేవి, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, ముల్లా కరీముల్లా, మురకొండ మల్లిబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు గోల్డ్ శ్రీను, బేరింగ్ మౌలాలి, చెమిటిగంటి పార్వతీ, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, అధికారులు, కూటమి నాయకులు, గ్రామ, వార్డు నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# వేద స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట స్థానిక వేద స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకములైన సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు కిడ్నీల పనితీరు, వరదలు నియంత్రణ ,అగ్ని పర్వతాలు, పౌష్టిక ఆహారము అలవాట్లు ఆరోగ్యము, ప్రకృతి వ్యవసాయం, పరిశుద్ధ జలము, ఊపిరితిత్తుల పని చేయు విధానం సౌర విద్యుత్ విధానం ,మురికనీటి శుద్ధికరణ, సౌర విద్యుత్తు, మైక్రోస్కోప్ పని విధానం, జీర్ణక్రియ పనితీరు ,నాడీ కణాల పనితీరు, మెరుపుల ద్వారా విద్యుత్ ఉత్పాదన, పవన విద్యుత్తు ,విశ్వము నమూన, ప్రాజెక్టులను ప్రదర్శించారు .ఈ ప్రదర్శనలలో పాల్గొన్న విద్యార్థులందరినీ పాఠశాల డైరెక్టర్ శ్రీ,గిరి పెర్సీస్వరూప అభినందించారు . ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో సృజనాత్మక శక్తిని ఆత్మవిశ్వాసాన్ని పట్టుదలను వారి భావి జీవితానికి దోహదపడతాయని అన్నారు . అలాగే పాఠశాల అకడమిక్ డైరెక్టర్ సత్య దీప్తి శ్యామ్యూల్ విద్యార్థులందరిని అభినందిస్తూ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరము ఫిబ్రవరి 28 న జరుపుకుంటాము కారణం మా భారతీయ , భౌతిక భౌతికశాస్త్రవేత్త నోబెల్ బహుమతి గ్రహీత భారతరత్న ,సర్ సి వి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ . రామన్ ఎఫెక్ట్ అనగా ద్రవాలపై పడిన కాంతి కిరణాలు ఎలా పరిక్షేపం చెందుతాయో తెలిపే పరిశోధన ఫలితాన్ని రామన్ ఎఫెక్ట్ అంటారు. అలాగే వారు చేసిన కృషికి గుర్తింపుగా ఈ రోజున జాతీయ సైన్స్ దినోత్సవం గా జరుపుకుంటున్నాం .సర్ సివి రామన్ 1888 నవంబర్ 7న తమిళనాడులోని తిరుచిరాపల్లిలో చంద్రశేఖర్ రామనాథన్ అయ్యర్ పార్వతి అమ్మాల్ దంపతులకు రామన్ జన్మించారు. పది సంవత్సరాల వయసులోనే పంచిన ధర్మాలపై పరిశోధనా వ్యాసాలు రాశారు .వీటికి లండన్ లోని ఫిలాసఫికల్ మ్యాగజైన్ వాటిని ప్రచురించారు. తన పరిశోధన. శబ్ద శాస్త్రం నుండి కాంతి వైపుకు మళ్లించి వాటి ద్వారా ద్రవాలు వాయువులు పారదర్శక ఘనపదార్థాల కాంతి పరిక్షేపణ గురించి పరిశోధన ఈ రామన్ ఎఫెక్ట్ కు దారి తీసింది అని తెలిపారు . విద్యార్థులందరినీ అభినందించారు. పాఠశాల ఆపరేషన్ డైరెక్టర్ జోసెఫ్ విద్యార్థిని విద్యార్థులు అందరికీ జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు మన





జీవితము సైన్స్ తో ఆధారపడి ఉందని సెన్స్ మన జీవన విధానము లేదని తెలిపారు అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ డేనియల్ విద్యార్థుల నుద్దేశించి సైన్స్ అనేది మన జీవితానికి ముడిపడి ఉన్నది ప్రతి ఒక్క మానవుడిలో వారి జీవితంలో వారు చేసే పనుల్లో ,వారు ఉపయోగించే ప్రతి వస్తువులపై సైన్స్ ముడిపడి ఉన్నది ,.మనం తినే ఆహారం మనము పీల్చుకునే గాలి ,త్రాగే నీరు, వాడే ప్రతి వస్తువు కూడా కలుషితము కాకుండా వాటిని ఉపయోగించే విధానము పరిశోధన ద్వారా మనము తెలుసుకుంటాం . మనం ఉపయోగించే ప్రతి వస్తువు అనేక శాస్త్రవేత్తల యొక్క సృజనాత్మక సృష్టి అని మనం తెలుసుకోవాలి .ప్రతి విద్యార్థి సృజనాత్మక శక్తిని పెంచుకోవాలంటే సైన్స్ పై అవగాహన ఆశ పట్టుదల ఉంటే ఉన్నతమైనటువంటి శిఖరాలను అధిరోహించడం కష్టమేమీ కాదు ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులు పాల్గొనడం వల్ల వారి భావి భారత జీవితము అత్యున్నత శిఖరాలను అధిరోహిస్తుంది అనడంలో సందేహం లేదు అని తెలిపారు . విద్యార్థులు ప్రదర్శించిన సైన్సు ప్రాజెక్టులను చూసి ఆనంద పరవసులయ్యారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డేనియల్ భౌతిశాస్త్ర జీవ శాస్త్ర ఉపాధ్యాయులు సుధారాణి, క్రాంతి,,పరిమల మరియు ఉపశాఖాధిపతులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రికి టేబుల్స్ బహుకరణ

విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రికి పదివేల రూపాయలు విలువ చేసే రెండు టేబుల్స్ ను మోటమర్రి వీరబాబు ఆదిలక్ష్మి దంపతుల ద్వితీయ కుమారుడు సాత్విక్ దుర్గారావు మొదటి పుట్టినరోజు సందర్భంగా సిహెచ్సి చైర్మన్ వాగు రాజేష్,సూపర్డెంట్ డాక్టర్ రమేష్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి హాజరై సాత్విక్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వాగు రాజేష్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వీరబాబు దంపతులు రెండు టేబుల్స్ ను అందజేయడం చాలా సంతోషంగా ఉందని,ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆస్పత్రి అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని,అలాగే దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆయన అన్నారు. నేను చైర్మన్ అయినా ఈ రెండు సంవత్సరాలు కాలంలో హాస్పటల్ అభివృద్ధికి దాతలు సహకరించి ఓపి వద్ద షెడ్డు, బల్లలు, వాటర్ ఫిల్టర్ తదితర వస్తువులను ఆసుపత్రికి అభివృద్ధికి తోడ్పాటు అయ్యారన్నారు. త్వరలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఆస్పత్రి వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి త్రిమూర్తులు,ఎండగుండి నాగబాబు,పి. శ్రీను,మామిడి లలిత, బుగతా శ్రీను,రాతికింద సతీష్, మైరాల నాగేశ్వరరావు,పి రాజు,వంకాయల నాగేశ్వరరావు,రమేష్, ఈశ్వరరావు, నరసింహ,బుజ్జి బాబు, శ్రీను, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సైనిక్ స్కూల్లో సైన్స్ ఫెయిర్ సందడి

విజేత, (పెంటపాడు) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం అలంపురం టి.బి.ఆర్ సైనిక్ స్కూల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. సర్ సి.వి. రామన్ 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి రూపొందించిన రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్మార్ట్ అగ్రికల్చర్, పునర్వినియోగ ఇంధన వనరుల నమూనాలు వారి సాంకేతిక ప్రతిభకు అద్దం పట్టాయి. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణ , స్మార్ట్ సిటీ మోడల్స్ వంటి వినూత్న ఆవిష్కరణలు నేటి సామాజిక సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలను చూపేలా ఉన్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టి.బి.ఆర్ గ్రూప్ చైర్మన్ టి. భోగేశ్వరరావు, కరెస్పాండెంట్ టి. పద్మావతి, సీఈఓ రవి కిరణ్ విద్యార్థుల ప్రదర్శనలను క్షుణ్ణంగా పరిశీలించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,



విజ్ఞాన శాస్త్రమే దేశాభివృద్ధికి మూలస్తంభమని, విద్యార్థులు చిన్నతనం నుంచే పరిశోధనాత్మక దృక్పథాన్ని అలవరుచుకొని భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం పర్యవేక్షణలో సాగిన ఈ ప్రదర్శనలో విద్యార్థుల సృజనాత్మకత ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో హాజరైన తల్లిదండ్రులు విద్యార్థుల ఆవిష్కరణలను చూసి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని, జాతీయ గర్వభావనను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పాఠశాల యాజమాన్యం ఈ సందర్భంగా వెల్లడించింది.

# జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం నుండి పట్టిసీమ వరకు నిర్మాణం కాబోతున్న 365బీబీ జాతీయ రహదారి పనుల పరిశీలన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



విజేత జీలుగుమిల్లి
జీలుగుమిల్లి మండలంలోని తాటియాకులగూడెం నుండి పట్టిసీమ వరకు నూతనంగా నిర్మాణం చేపట్టబోతున్న 365బీబీ జాతీయ రహదారి పనులను శనివారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్వయంగా పరిశీలించారు. రహదారి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న ఆయన, నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రజల ప్రయాణ సౌకర్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని రహదారి నిర్మాణంలో ఎలాంటి రాజీ పడకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నాణ్యతలో లోపాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రహదారి నిర్మాణంలో ఉపయోగించే మెటీరియల్ నాణ్యత, లేయరింగ్ విధానం, డ్రైనేజీ వ్యవస్థ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ రహదారి పూర్తయితే తాటియాకులగూడెం, పట్టిసీమ పరిసర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటమే కాకుండా, వాణిజ్య, వ్యవసాయ రంగాలకు కూడా ఎంతో మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలకు సురక్షితమైన, దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించేలా రోడ్డు నిర్మాణం జరగాలని ఆయన ఆకాంక్షించారు.
పోలవరం నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని, ప్రతి అభివృద్ధి పనిలో పారదర్శకత మరియు నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు

# పాత పట్టిసీమ గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న... కూటమి నాయకులు



విజేత పోలవరం
పోలవరం మండలం పాత పట్టిసీమ గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితోపాటు కూటమి నాయకులు ఇంటింటికి వెళ్లి వృద్ధులకు, మహిళలకు వికలాంగులకు,పింఛన్లు అందజేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఒకరోజు ముందే పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు కూటమి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు కరిబండి. రాజు, మండల ప్రధాన కార్యదర్శి కాకి. అయ్యప్ప, టిడిపి సీనియర్ నాయకులు మాదేపల్లి కృష్ణ, జనసేన సీనియర్ నాయకులు లోవిశెట్టి. వీరబాబు కొమరాజు నాగేశ్వరరావు, తెలంగం శెట్టి వీర ప్రసాద్, పండింటి ర్యాంకి, లోవిశెట్టి రాము, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

# రామానుజ పురంలో పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యర్రమళ్ళ రాజు



విజేత పోలవరం
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కొయ్యలగూడెం మండలం రామానుజపురం గ్రామంలో సచివాలయ సిబ్బందితో వార్డు మెంబర్ మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యర్రమళ్ళ రాజు, శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని గ్రామంలోని వృద్ధులు, వితంతువులు దివ్యాంగులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వం పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాద బాధితుడికి అండగా నిలిచిన :డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. అశోక్ కుమార్







విజేత ఎడ్లపాడు:
విధి నిర్వహణలో ఉంటూనే ఆపదలో ఉన్న యువకుడిని కాపాడి చిలకలూరిపేట విద్యుత్ శాఖాధికారులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. చిలకలూరిపేట డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. అశోక్ కుమార్, ఎడ్లపాడు అసిస్టెంట్ ఇంజనీర్ ఏ ఈ సురేంద్రలు విద్యుత్ బిల్లుల వసూలు నిమిత్తం బోయపాలెం వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. మార్గమధ్యలో టిడ్కో గృహసముదాయంలో నివసించే ఓ యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో పడి ఉండటాన్ని గమనించిన అధికారులు, వెంటనే స్పందించారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి, బాధితుడిని సకాలంలో వైద్యశాలకు తరలించేలా చర్యలు తీసుకున్నారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రాణాపాయం తప్పించిన అశోక్ కుమార్, సురేంద్రలను స్థానికులు అభినందించారు.

# అలరించిన సైన్స్ ఫెయిర్

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: పట్టణంలోని ఇందిరా నగర్ లో చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ ూూూూ= ఇంగ్లీషు మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ



వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులను తయారు చేసి ప్రదర్శించారు. సాల్ట్ వాటర్ ట్రిక్, నేషనల్ ఫ్లాగ్ ప్రాజెక్టు, ఎయిర్ ప్రెజర్, గాలి యొక్క బరువు, అంతరిక్షంలో గాలి వ్యాప్తి, ఫార్మింగ్, కప్ప యొక్క జీవన చక్రం, వల్కనో, హట్, ఇల్లు నిర్మాణాలు, ఇగ్లూ, గాలి కాలుష్యం, స్టెత స్కోప్ పనితీరు, సోలార్ సిస్టమ్, డైజిస్టివ్ సిస్టం, లిఫ్ట్ ఎక్స్పరిమెంట్, వాక్యూమ్ క్లీనర్, వాటర్ బల్బ్, వాటర్ ఫిల్టరేషన్, ఫైర్ ఎక్స్పరిమెంట్, ఫోటో సింథసిస్, గ్లోబ్ పొల్యూషన్, నోటి నిర్మాణం, లంగ్స్, వర్షపు నీటితో వ్యవసాయం, సోలార్ ప్రాజెక్టు, డ్రిప్ ఇరిగేషన్, హైడ్రోపోనిక్ ఫార్మేషన్, వీనస్ ఫ్లై ట్రాప్, రీ సైకిల్ ఎనర్జీ వర్కింగ్ తదితర అంశాలపై విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు అందరిని ఆకట్టుకున్నాయి. తల్లిదండ్రులకు విద్యార్థులు తమ తమ ప్రాజెక్టుల గురించి వాటి పనితీరు గురించి వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మేడపాటి దేవానంద్ మాట్లాడుతూ ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ సివి.రామన్ ఆవిష్కరణ రామన్ ఎఫెక్ట్ ప్రపంచానికి పరిచయం చేసిన రోజు అని తెలిపారు. శాస్త్ర విజ్ఞానం అదో అద్భుతమని, మానవాళికి మార్గదర్శకమ న్నారు. ఆధునిక కాలమంతా సాంకేతికమయమని, ప్రయోగాలు, పరిశోధనలే కాదు సామాన్యుడి రోజువారీ జీవితం సైన్స్‌తో ముడిపడిందన్నారు.. మానవాళి అభ్యున్నతికి సైన్స్ ఎంతగానో దోహదపడు తోందన్నారు. గతకాలపు అజ్ఞానాన్ని వీడి ఆధునిక మానవ అవసరాలు ప్రాతిపదికగా సైన్స్ దినదినాభివృద్ధి చెందుతోందని తెలిపారు. పాఠశాల చీఫ్ అడ్వయిజర్ పప్పొప్పుల సదా శివరావు మాట్లాడుతూ సైన్స్ తోనే దేశం అభివృద్ధి జరుగుతుందన్నారు. కరోనా వంటి కష్ట కాలంలోనూ మన శాస్త్రవేత్తలు వ్యాక్సిన్ తయారు చేసి ఎన్నో దేశాల ప్రజలను కాపాడారన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు



సైన్స్ఫేర్లు ఎంతగానో దోహద పడుతాయన్నారు. సాంకేతికతను అందిపు చ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి సైన్స్ లో పట్టు సాధించాలన్నారు. అనంతరం ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసి విద్యార్థులకు బహుమతులు అందచేసారు. విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషు, హిందీ భాషల్లో సైన్స్ డే గురించి వ్యాసాలు చెప్పి అలరించారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ పి.కె.విజయకుమారి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆవపాడులో మట్టి మాఫియా పంజా?

## పోలవరం కాలువ గట్లపై అక్రమ తవ్వకాలు- పోలీసుల తీరుపై అనుమానాలు

విజేత, నల్లజర్ల (పశ్చిమగోదావరి జిల్లా) బ్యూరో: పోలవరం కుడి కాలువ గట్లు మట్టి మాఫియాకు కాసుల కురుపిస్తున్నాయి. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం, నల్లజర్ల మండలం ఆవపాడు పరిధిలో భారీ ఎత్తున మట్టి అక్రమ రవాణా జరుగుతోందన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఈ వ్యవహారంలో స్థానిక గ్రామస్థులు, పోలీసులు తవ్వకందారుల మధ్య చోటుచేసుకున్న పరిణామాలు పలు అనుమానాలకు తావిస్తున్నాయి.

**అసలేం జరిగింది?**

ఆవపాడు సమీపంలోని పోలవరం కాలువ గట్ల వద్ద కొండల్లా ఉన్న మట్టిని కొందరు వ్యక్తులు జేసీబీలతో యదేచ్ఛగా తవ్వేస్తున్నారు. దీనిని గమనించిన స్థానిక గ్రామస్థులు, రైతులు అక్కడకు చేరుకుని తవ్వకాలను అడ్డుకున్నారు. రెండు జేసీబీలు, ఆరు లారీలను నిలిపివేసి, అధికారులకు సమాచారం ఇచ్చినా ఎవరూ స్పందించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**పోలీసుల ఎంట్రీ - రివర్స్ కౌంటర్!**

సమాచారం అందుకున్న అనంతపల్లి పోలీసులు హైవే పెట్రోల్ వాహనంతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే, మట్టి తవ్వకాలను అడ్డుకున్న వారిని విచారించాల్సింది పోయి, రివర్స్ లో ఆరోపణలు



చేయడం గమనార్హం.

"తవ్వకాలు జరిపేవారి వద్ద ప్రభుత్వం ఇచ్చిన వర్క్ ఆర్డర్ ఉందని అడ్డుకున్న వారు గ్రామస్థులు కారు, కేవలం డబ్బుల కోసమే వాహనాలను నిలిపివేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులు పేర్కొనడం అక్కడున్న వారిని విస్మయానికి గురిచేసింది.

**సస్పెన్స్.. డ్రామా!**

తవ్వకాలను అడ్డుకున్న వారిని పోలీసులు తమ వాహనంలో స్టేషన్‌కు తరలించారు. కానీ, కొద్దిసేపటికే వారిని విడిచిపెట్టడం చర్చనీయాంశంగా మారింది. ఒకవేళ వారు వసూళ్లకు పాల్పడితే పోలీసులు ఎందుకు కేసు నమోదు చేయకుండా వదిలేశారు? లేక వారు నిజంగానే అక్రమ తవ్వకాలను అడ్డుకున్న రైతులైతే వారిని స్టేషన్‌కు



ఎందుకు తీసుకెళ్లారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**తేలాల్సిన వాస్తవాలు:**

**అనుమతులు ఎవరిచ్చారు?**

పోలవరం కాలువ గట్లపై మట్టి తీయడానికి నీటిపారుదల శాఖ లేదా మైనింగ్ శాఖ నుంచి అధికారిక అనుమతులు ఉన్నాయా?

వర్క్ ఆర్డర్ ఎక్కడ? పోలీసులు చెబుతున్న వర్క్ ఆర్డర్ కాపీ ఎవరి పేరు మీద ఉంది? ఏ అవసరానికి మట్టిని తరలిస్తున్నారు?

ప్రభుత్వ ఆస్తులైన కాలువ గట్లను కొల్లగొడుతున్న ఈ మట్టి మాఫియా వెనుక ఎవరున్నారు? దీనిపై ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# శాస్త్రీయ ఆలోచన లే దేశాభివృద్ధికి మూలం

విజేత,ప్యాపిలి:



స్థానిక మండల పరిధిలోని హుస్సేనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్వర్ బాషా అధ్యక్షతన జరిగిన సైన్స్ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముందుగా సి.వి.రామన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ముఖ్య అతిథులుగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.మాణిక్యం శెట్టి మరియు రాష్ట్ర నాయకులు వి. బాల బయన్న మాట్లాడుతూ శాస్త్రీయ ఆలోచనలతో ముందుకు వెళ్ళినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మూఢనమ్మకాలను విడనాడి జీవితాలను అభివృద్ధి బాటలో పయనించేటట్టు తీసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు సివి రామన్ లాంటి శాస్త్రవేత్తలుగా ఎదిగినప్పుడే దేశము పురోభివృద్ధి చెందుతుందని అన్నారు. జిల్లా అధ్యక్షుడు జి.రామమూర్తి మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం మూఢనమ్మకాల చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు. పిల్లలు చేసిన స్కిట్స్ శాస్త్రీయ నృత్యాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. రాష్ట్ర నాయకులు బాల బయన్న చేసిన మ్యాజిక్ షోలు ఆహుతులను మంత్రముగ్ధులను చేశాయి. 6 మంది ఉత్తమ సైన్స్ ఉపాధ్యాయులను గుర్తించి వారిని శాలువాలతో సత్కరించి మెమొంటోళ్ళతో బహూకరించారు. ఆ తరువాత సైన్స్ ఎగ్జిబిషన్, పిల్లలు చేసిన కృత్యాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు సర్వజ్ఞమూర్తి,అబ్దుల్ లతీఫ్ మరియు ఉపాధ్యాయులు చంద్రమౌళి,శ్రీనివాసులు,నాగవేణి,శేఖర్,రాజశేఖర్,జానకమ్మ ,దివాకర్,గోపాల్,సర్వోత్తమ రెడ్డి,మనోహర్,మల్లేష్,కంబగిరి రాముడు,విజయ్ చార్లెస్,సరస్వతి, రుక్సాన ఖాతున్,సుజాత,షర్మిల తదితరులు పాల్గొన్నారు.

# సెలబ్రిటీ క్రికెట్ లీగ్ 2026 ప్రారంభోత్సవం ముఖ్య అతిథిగా స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వసు జగదీశ్వరి

విజేత జీలుగుమిల్లి వైభవంగా విశాఖపట్నం మధురవాడలోని ఏసీఏ-వి డి సి ఏ-క్రికెట్ స్టేడియంలో ఈనెల 28, మార్చి 1వ తేదీల్లో టాలీవుడ్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్2026 పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి క్రీడా, సినీ ప్రముఖులు భారీగా హాజరయ్యారు.




అభిమానుల కేరింతల మధ్య కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పోటీలను ప్రారంభించారు. క్రీడలు మరియు వినోదం కలయికగా సెలబ్రిటీ క్రికెట్ లీగ్ రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని మరింత ప్రోత్సహిస్తుందని ఆమె పేర్కొన్నారు. యువత క్రీడల వైపు ఆకర్షితులవ్వాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహణ కమిటీని అభినందించి, పోటీలకు శుభాకాంక్షలు తెలిపారు

# బస్సులు సున్నిపెంటకు వెళ్లకుంటే తగు చర్యలు తీసుకుంటాం- డిఎం లావణ్య

విజేత,శ్రీశైలం ప్రాజెక్ట్



సున్నిపెంటకు బస్సులు రాకుండా డైరెక్టుగా శ్రీశైలం వెళ్లడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, బి లక్ష్మయ్య, ఆర్ యేసయ్య, మస్తాన్ వలి, రెడ్డప్ప తదితరులు శనివారం మార్కాపురం డిపో డిఎం లావణ్య వారిని కలిసి ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలు వారికి వివరించారు.డిపో డిఎం లావణ్య మాట్లాడుతూ మార్కాపురం డిపో కి సంబంధించిన ఏ బస్సు అయినా సున్నిపెంటకి రాకుండా శ్రీశైలం వెళ్ళిన ఎడల మాకు ఆ బస్సు ఫోటో పంపడం గానీ ఏదైనా ప్రూఫ్ పంపిస్తే ఆ బస్సు డ్రైవరు మరియు కండక్టర్ వారిపై తగు చర్యలు తీసుకుంటామని డిపో డిఎం లావణ్య తెలిపారు.



# చొక్కాండ్లపల్లి జెడ్పీ హైస్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

రామసముద్రం,ఫిబ్రవరి 28 విజేత

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం చొక్కాండ్లపల్లి గ్రామపంచాయతీలోని జడ్పీ హైస్కూల్లో శనివారం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు ప్రదర్శించి అవగాహన కల్పించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ 1928 లో "రామన్ ప్రభావాన్ని "కనుగొన్నందుకు గుర్తుగా ప్రతి ఏటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించుకొవడం వలన సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.అలాగే శాస్త్ర సాంకేతిక ఉపయోగాలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు నాయుడు, పి. ఇంద్రావతి, సి. చిన్న రెడ్డప్ప, వాణిశ్రీ, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు




# ఆర్టీసీ ఉద్యోగి పదవీ విరమణ సభ

విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : స్థానిక ఏపీఎస్ ఆర్టీసీ ఏలేశ్వరం డిపో డిపోలో డి ఎం ఆఫీస్ నందు అకౌంట్ సెక్షన్ లో సూపరింటెండెంట్ గా ఉద్యోగం చేయుచున్న ఎస్ వి కే ఎస్ కే కే.విశ్వనాథం ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగినది. డిపో గ్యారేజ్ ఆవరణలో లో జరిగిన ఈ సన్మాన సభకు డిపో మేనేజర్ ట్రాఫిక్ ఇంచార్జి,ఆఫీస్ సిబ్బంది,యూనియన్ నాయకులు,గ్యారేజ్ ఉద్యోగులు,ట్రాఫిక్ ఉద్యోగులు,కుటుంబ సభ్యులు హాజరై సన్మాన గ్రహీత విశ్వనాథం దంపతులను సత్కరించినారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ విశ్వనాథం 39 సంవత్సరాల పాటు క్రమశిక్షణ నిబద్ధతతో నిజాయితీగా విధులు నిర్వర్తించి సర్వీసు కాలంలో ఎటువంటి రిమార్కు లేకుండా, అందర్నీ కలుపుకుంటూ అందరితో ఆనందంగా సరదాగా గడుపుతూ ఆయన సాగించిన ఉద్యోగ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ జి.వి.ఎస్.నారాయణ,ట్రాఫిక్ ఇంచార్జ రుక్మిణి దేవి,డిఎం ఆఫీస్ ఇంచార్జ్ జి.వి.రామారావు,ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి యు.బి.ఎం.కుమార్,ఎన్ఎంయు కార్యదర్శి కే.టీ.మూర్తులు,బి.ఎన్.బాబు, కె.ఎస్.కే.రావు ,అనురాధ,రాజమండ్రి డిపో అకౌంట్ సెక్షన్ ప్రసాద్ బాబు, రాజకుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# దేవరపల్లి భాష్యం స్కూల్ నందు జాతీయ వైజ్ఞానిక దినోత్సవం



విజేత బిదేవరపల్లి :

దేవరపల్లి భాష్యం స్కూల్ నందు జాతీయ వైజ్ఞానిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సైన్స్ ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పి పేరయ్య నాయుడు మాట్లాడుతూ విద్యార్థులలో సైన్స్ పట్ల, పరిశోధనా రంగం పై ఆసక్తిని పెంపొందించడానికి 1987వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని అన్నారు. 1928 వ సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన సర్ సి.వి.రామన్ రామన్ ఎఫెక్ట్ ను కనుగొని 1930వ సంవత్సరంలో భౌతిక శాస్త్రంలో నోబుల్ బహుమతిని పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాష్యం ఛాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా,వైస్ ప్రిన్సిపల్స్ పి వెంకటేశ్వరరావు సుదీషా,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

